పాడి పరిశ్రమపై దృష్టిసారించాలి

వ్యవసాయ ఉత్పత్తులు, మెలకువలను వివరిస్తూ ముద్రించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జాతీయ మాంస పరిశోధన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ బురుబుధ్యాయ్

- రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి
- జాతీయ మాంస పరిశోధన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ బురుబుధ్యాయ్

కోరుట్ల, మార్చి 11: రైతులు నూతన శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ, పెరటి కోళ్ల పెంపకం వంటి వాటిపై దృష్టిసారించాలని జాతీయ మాంస పరిశోధన అభివృద్ధి సంస్థ డైరెక్టర్ బురుబుధ్యాయ్ సూచించారు. పట్టణ శివారులోని పీవీ నర్సింహారావు పశు వైద్య కళాశాలలో మంగళవారం హైదరాబాద్‌లోని పీవీ నర్సింహారావు పశు వైద్య విశ్వవిద్యాలయం, జాతీయ మాంస పరిశోధన అభివృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గిరిజన కిసాన్ మేళాను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా బురుబుధ్యాయ్ మాట్లాడుతూ, రైతుల ఆదాయ వనరులను మెరుగుపరచాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ అనుబంధ శాఖల ద్వారా సబ్సిడీ పథకాలను అమలు చేస్తున్నాయని పేర్కొన్నారు. కిసాన్ మేళా ద్వారా రైతులకు వ్యవసాయంలో సూచనలు, మెలకువలు, సాంకేతిక సలహాలు, శాస్త్ర పరిశోధన ఫలాలు అందిస్తూ అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు. రైతులు వాటిని ఆకలింపు చేసుకొని ఆర్థిక సంపద పెంపొందించుకునే దిశగా ఎదగాలని పేర్కొన్నారు. అనంతరం పలువురు శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, దేశంలోనే అత్యధిక శాతం గొర్రెలు, పశు సంపద కలిగిన రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. అంతకుముందు పశు సంవర్ధక, ఉద్యాన, డెయిరీ, పరిశ్రమల శాఖ, నాబార్డు, తదితర సంస్థలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను బురుబుధ్యాయ్ పరిశీలించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ శరత్‌చంద్ర, కోరుట్ల పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ శ్రీనివాస్, ఎస్ఆర్ఎంఐ ప్రిన్సిపాల్, సైంటిస్ట్ బస్వారెడ్డి, జిల్లా సంక్షేమాధికారి నరేశ్, జిల్లా పశు సంరక్షణ శాఖ అధికారి మనోహర్, వ్యవసాయ శాస్త్రవేత్తలు హరికృష్ణ, స్వాతి, మధుకర్, పశు వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో రాణించాలి

మాట్లాడుతున్న అదనపు ఎస్పీ భీమ్‌రావు

జగిత్యాల, మార్చి 11: విద్యార్థులు చదువుతోపాటు స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో రాణించాలని అదనపు ఎస్పీ భీమ్‌రావు సూచించారు. పట్టణంలోని జ్యోతి హైస్కూల్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ దీక్షా స్వీకరణ కార్యక్రమం మంగళవారం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజ సేవకు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉపయోగపడుతుందన్నారు. క్రమశిక్షణ కూడా అలవడుతుందని, సమాజ నిర్మాణంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పాత్ర కీలకమని అన్నారు. డీఈవో రాము మాట్లాడుతూ, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణను విద్యార్థులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే, గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో కవాతులో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. రాష్ట్ర ఏఎస్‌వోసీఎస్ వెంకటేశ్వర్లు, జిల్లా సెక్రటరీ మధుసూదన్, జిల్లా కమిషనర్ హరిచరణ్ రావు, జాయింట్ సెక్రటరీ జమున, డీవోసీ, డీటీసీ, స్కౌట్స్ మాస్టర్స్ అండ్ గైడ్ కెప్టెన్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

కోరుట్ల/మారుతీనగర్, మార్చి 11: మెట్‌పల్లి పట్టణంలోని వాసవి గార్డెన్, కోరుట్ల పట్టణంలోని వాసవి కల్యాణ భవనంలో హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించే ఉచిత ధ్యాన యోగా శిక్షణకు సంబంధించిన కరపత్రాన్ని మంగళవారం నిర్వాహకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో నిర్వాహకులు మంచాల జగన్, కృష్ణ, కేఎల్ఎన్ కృష్ణ, పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మోటూరి రాజు, వైద్యులు డాక్టర్ అనురాధ, తునికి రాఘవులు, శ్రీనివాస్, కమలాకర్, సత్యనారాయణ, నవీన్, జగపతి, శ్రీమన్, కృష్ణ, నరేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రావు, గంగాధర్, ఆనందం, రాములు పాల్గొన్నారు.

ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల, ఫిబ్రవరి 11: జిల్లా కేంద్రంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలని, రైతులకు అండగా నిలిచేందుకు పసుపు, మక్క జొన్న, కందులకు మద్దతు ధర కల్పించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కోరారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జగిత్యాల పట్టణంలోని ధర్మశాల స్థలంలో ఇసుక స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయాలన్నారు. పసుపు రైతులకు అండగా నిలిచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు బండ శంకర్, దుర్గయ్య, కమటాల శ్రీనివాస్, ఎండీ బారీ, మాజీ ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

మెట్‌పల్లిటౌన్: విద్యార్థికి కళ్లద్దాలు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మోహన్

కోరుట్ల/మెట్‌పల్లి టౌన్, మార్చి 11: కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, మెట్‌పల్లిలోని ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో మంగళవారం రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. మున్సిపల్ కమిషనర్లు రామకృష్ణ, మోహన్ చేతుల మీదుగా విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎండీ జుబేర్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ రావు, వైద్యాధికారులు అంజిత్‌రెడ్డి, రాధారాణి, సమీనా తబసుమ్, గంగా మోహన్, ధనుంజయ్, హెల్త్ అసిస్టెంట్ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్ ప్రగతి, ఎన్విరాన్మెంట్ ఇంజినీరు విష్ణువర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డీఈఈని బెదిరించిన ముగ్గురి అరెస్ట్

వివరాలు వెల్లడిస్తున్న సీఐ నిరంజన్‌రెడ్డి

మెట్‌పల్లి, మార్చి 11: నీటి పారుదల శాఖ మెట్‌పల్లి డీఈఈని బెదిరించి అక్రమ వసూళ్లకు పాల్పడిన ముఠాను మంగళవారం అరెస్టు చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... గతనెల 12న మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేట శివారులో వరద కాలువకు సంబంధించిన మొరం అదే గ్రామానికి చెందిన రెంజర్ల అజయ్ అక్రమంగా రవాణా చేస్తున్నాడనే సమాచారంతో డీఈఈ అరుణోదయ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ లస్మయ్యతో కలిసి అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. వెంటనే ఈ విషయాన్ని తన మిత్రుడు ఎన్నం రమేశ్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా, రమేశ్ అక్కడికి వచ్చి డీఈఈని దూషించాడు. అక్రమ రవాణాను అడ్డుకుంటే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతానని బెదిరించడంతో డీఈఈ భయపడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ తర్వాత మెట్‌పల్లి పట్టణానికి చెందిన బత్తుల భరత్ డీఈఈకి ఫోన్ చేసి కులం పేరుతో దూషించావని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించడంతో పాటు కేసు పెట్టకుండా ఉండాలంటే తమకు రూ. 3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మెట్‌పల్లి పట్టణానికి చెందిన జెట్టి లక్ష్మణ్ కూడా డీఈఈకి ఫోన్ చేసి వెంకట్రావుపేట గుట్ట వద్దకు వచ్చి మాట్లాడుకొని సమస్య పరిష్కరించుకోవాలని లేకపోతే చంపుతామని బెదిరించడంతో భయపడి భరత్‌కు ఫోన్ పే ద్వారా డీఈఈ రూ.1.10 లక్షలు పంపించారు. మరో రూ.40 వేల నగదు జెట్టి లక్ష్మణ్‌కు ఇచ్చారు. అంతటితో సంతృప్తి చెందక మళ్లీ మిగతా రూ.1.50 లక్షలు ఇవ్వాలని వేధించడంతో డీఈఈ ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించారు. ఆయన ఫిర్యాదుతో నలుగురిపై పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో సోమవారం రాత్రి బండలింగాపూర్ శివారులోని గండి హన్మాన్ ఆలయ సమీపంలో భరత్, అజయ్, లక్ష్మణ్‌ను అరెస్ట్ చేసి రెండు సెల్‌ఫోన్లు, రూ. 80 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నం రమేశ్ పరారీలో ఉన్నాడు. కాగా, భరత్ గతంలో పలు నేరాలకు పాల్పడగా మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీట్ ఉందని, ఈ నిందితులు ముఠాగా ఏర్పడి కొంత కాలంగా అక్రమంగా ఇసుక, మొరం రవాణా, సెటిల్‌మెంట్లు చేయడం, అమాయక ప్రజలను బెదిరించి డబ్బులు వసూలు చేయడం, ఎవరైనా తమ మాట వినకపోతే వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు పెడుతామని బెదిరింపులతో అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని సీఐ పేర్కొన్నారు. ఎవరైనా అక్రమంగా ఇసుక, మొరం రవాణా, భూముల సెటిల్‌మెంట్ దందాలకు పాల్పడి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు తమ దృష్టికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఎస్సారెస్పీ కాలువలో చెట్లు తొలగింపు

కాలువలో చెట్లను తొలగిస్తున్న ఎస్సారెస్పీ సిబ్బంది

పెగడపల్లి, మార్చి 11: పెగడపల్లి మండలం దోమలకుంట సమీపంలోని ఎస్సారెస్పీ డీ–73 కాలువలో పెరిగిన పిచ్చి మొక్కలు, చెట్లను ఎస్సారెస్పీ సిబ్బంది తొలగించారు. 'ఎస్సారెస్పీ కాలువ ఇలా... సాగు నీరు పారేదెలా' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. మంగళవారం ఎస్సారెస్పీ ఏఈ అరుణ్‌కుమార్ నేతృత్వంలో వర్క్ఇన్‌స్పెక్టర్ మహేశ్ ఆధ్వర్యంలో లస్కర్లు, సిబ్బంది, కూలీలతో కలిసి కాలువలోని చెట్లు, ముళ్ల పొదలు, పిచ్చి మొక్కల తొలగింపు పనులు చేపట్టారు. కాలువలోని చెట్లు, ముళ్ల పొదలను పూర్తిస్థాయిలో తొలగించి, చివరి ఆయకట్టు వరకు నీళ్లు వెళ్లేలా చర్యలు చేపడతామని ఏఈ వరుణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మహేశ్ తెలిపారు. కాలువలో చెట్లు, ముళ్ల పొదలను తొలగిస్తుండడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులకు కళ్లద్దాలు అందజేత

జగిత్యాల, మార్చి 11: వ్యక్తిగత పరిశుభ్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఉమెన్స్, ఎస్సీ రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థులకు రాష్ట్రీయ బాల స్వస్థ్య, జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి చూపు సమస్యతో ఇబ్బంది పడుతున్న 31 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ గురుకులాలు, వసతి గృహాల్లోని విద్యార్థులకు పోషకాహారం, వ్యక్తిగత పరిశుభ్రత కోసం డైట్, కాస్మోటిక్ చార్జీలను 40% మేర పెంచడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో ప్రమోద్, ప్రిన్సిపాల్ సునీత, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, దుమాల రాజ్‌కుమార్, తిరుమలయ్య, గోపి, కృష్ణారావు, కూసరి అనిల్, ఎల్‌జీ రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

జగిత్యాల టౌన్, మార్చి 11: జిల్లాలో మంగళవారం ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా పరీక్షల కన్వీనర్ నారాయణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు ఒత్తిడికి లోను కావద్దని, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు.

బ్రహ్మోత్సవాల్లో వలంటీర్ల సేవలు

జగిత్యాల టౌన్, మార్చి 11: ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో వలంటీర్లుగా సేవలందించేందుకు పట్టణంలోని ఎస్‌కేఎన్ఆర్ మహిళా కళాశాల నుంచి 50 మంది విద్యార్థులు తరలి వెళ్లారు. విద్యార్థులు వెళ్తున్న బస్సును కళాశాల ప్రిన్సిపాల్ అరిగెల అశోక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కందుకూరి శ్రీనివాస్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుజాత, రామకృష్ణ, రాజు, సురేందర్, గోవర్ధన్, ప్రమోద్, సాయి మధుకర్ పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

కొడిమ్యాల, మార్చి 11: పూడూర్, రామకిష్టాపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం విద్యా శాఖ స్టేట్ అధికారులు (ఎస్సీఈఆర్టీ ఫ్యాకల్టి) గణపతిశర్మ, జగన్‌మోహన్ సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కనీస సామర్థ్యాలు గల ప్రగతిని (ఎఫ్ఎల్ఎన్, ఎల్ఐపీ) పరిశీలించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రాజు, రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఉద్యమకారుల వినతి

జగిత్యాల రూరల్, మార్చి 11: ఉద్యమకారులకు ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో మాట్లాడాలని మంగళవారం జగిత్యాలలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను తెలంగాణ ఉద్యమకారులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు జవ్వాజి శంకర్, నాయకులు నాచుపల్లి రెడ్డి, రాగుల రాజు, భారతపు లింగారెడ్డి, ప్రభాత్‌సింగ్, ఠాగూర్, చిట్ల మనోహర్ పాల్గొన్నారు.

పసుపు పంటకు మద్దతు ధర కల్పించాలి

జగిత్యాల, మార్చి 11: పసుపుకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్యవేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాకు మద్దతు తెలుపుతున్నట్లు జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత ఒక ప్రకటనలో తెలిపారు. పసుపు బోర్డు ఏర్పాటు చేశామని గొప్పలు చెప్పుకొంటున్న కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చి పసుపు క్వింటాల్‌కు రూ. 15000 మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.

ఛత్రపతి శంభాజీ మహారాజ్‌కు నివాళి

కోరుట్ల, మార్చి 11: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు మంగళవారం ఛత్రపతి శంభాజీ మహారాజ్ వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక లక్ష్మి టాకీస్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో శంభాజీ మహారాజ్ చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజ గంగారాం, శంకర్, రాజేశం, పాఠశాల ప్రబంధకారిణి సభ్యులు వనపర్తి చంద్రమోహన్, అమర్‌నాథ్, గోపు వెంకటేశ్, నీలి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ అవార్డుకు విద్యార్థుల ఎంపిక

ఇబ్రహీంపట్నం, మార్చి 11: ఇబ్రహీంపట్నం మండలం కోమటి కొండాపూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి ముక్కెర రనుషా, ఇబ్రహీంపట్నం ప్రభుత్వ పాఠశాల విద్యార్థి దుబ్బాక ప్రగతి, వర్షకొండ పాఠశాల విద్యార్థి ఆరెపెల్లి సాయిచందన ఇన్‌స్పైర్ అవార్డుకు ఎంపికైనట్లు ఎంఈవో మధు మంగళవారం తెలిపారు. విద్యార్థులకు ఒక్కొక్కరికీ రూ.10 వేల చొప్పున బ్యాంక్ ఖాతాలో జమ చేస్తారని పేర్కొన్నారు.

రేపు ఇసుక బహిరంగ వేలం

ఇబ్రహీంపట్నం, మార్చి 11: అక్రమంగా రవాణా చేస్తుండగా సీజ్ చేసిన ట్రాక్టర్ ట్రిప్ ఇసుకను ఈ నెల 13న ఉదయం 11 గంటలకు తహసీల్ కార్యాలయ ఆవరణలో బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు దరావతు రూ.5వేలు చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సూచించారు.

పాఠశాలకు సౌండ్ సిస్టం అందజేత

మల్లాపూర్, మార్చి 11: పాతదాంరాజ్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా నాయకుడు, సహకార సంఘం డైరెక్టర్ సుతారి రాజేందర్ ఆధ్వర్యంలో రూ.10 వేల విలువైన సౌండ్ సిస్టంను మంగళవారం అందజేశారు. హెచ్ఎం వేణు, వీడీసీ చైర్మన్ గజ్జి రాజిరెడ్డి, ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్ వనిత, నాయకుడు కొండ మధు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్ మండలంలో 4 కేంద్రాలు ఏర్పాటు

కథలాపూర్, మార్చి 11: కథలాపూర్ మోడల్ స్కూల్, జడ్పీ హైస్కూల్, గంభీర్‌పూర్ జడ్పీ హైస్కూల్, అంబారిపేట జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చక్కెర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలి

జాతీయ రహదారిపై బైఠాయించిన బీజేపీ శ్రేణులు, రైతులు

మారుతీనగర్, మార్చి 11: మూతపడ్డ నిజాం దక్కన్ చక్కర ఫ్యాక్టరీని వెంటనే తెరిపించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మెట్‌పల్లిలోని 63వ జాతీయ రహదారిపై మంగళవారం రైతులతో కలిసి బీజేపీ శ్రేణులు బైఠాయించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరిబాబు, రాష్ట్ర నాయకుడు డా. చిట్నేని రఘు, నాయకులు ఏలేటి నరేందర్‌రెడ్డి, సుఖేందర్‌గౌడ్, బొడ్ల రమేశ్, మీనా, బద్దం శ్రీనివాస్‌రెడ్డి, వడ్డెపల్లి శ్రీనివాస్, రాజ్‌పాల్‌రెడ్డి, వెంకటేశ్, దొనికెల నవీన్, పీసు రాజేందర్‌రెడ్డి, బత్తుల శ్రీనివాస్, గుగ్గిళ్ల తుక్కారాం, పన్నాల రాఘవరెడ్డి, బొమ్మెల శంకర్, కొయ్యల లక్ష్మణ్, తీగల శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు

కోరుట్ల రూరల్, మార్చి 11: యూసుఫ్‌నగర్ గ్రామంలో యాదవ సంఘం అడహక్ కమిటీ జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నయ్యయాదవ్, ముక్కెర లింబాద్రియాదవ్, అరికంటి సాగర్‌యాదవ్, ముక్కెర గంగాధర్, నర్సయ్య, గంగాదర్, రాజేందర్, కల్యాణ్, నడిపి రాజు, మల్లేశ్‌యాదవ్ పాల్గొన్నారు.

ముందస్తు హోలీ సంబురాలు

జగిత్యాల, మార్చి 11: జిల్లా కేంద్రంలోని నవతరం కిట్టీ పార్టీ మహిళలు వాణినగర్‌లోని ఎస్‌పీఎన్ ఫంక్షన్ హాల్‌లో ముందస్తు హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కిట్టీ పార్టీ మహిళలంతా ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ, ఆట పాటలతో సందడి చేశారు.

విడుతల వారీగా నీళ్లు పెట్టాలి

మేడిపల్లి, మార్చి 11: వరి పొలాలకు విడుతల వారీగా నీళ్లు పెట్టాలని ఏవో షాహిద్ అలీ సూచించారు. భీమారం మండలం కమ్మరిపేట గ్రామంలో వరి పొలాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఏఈవోలు సురేందర్‌నాయక్, నరేందర్, రైతులు రాకేశ్, రాజిరెడ్డి, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ
CLASSIFIED
CHANGE OF NAME
★Ullendula Swetha, W/o Ullendula Ashok (Old name) H.No. 1-39/3 V/o Ayyorupally Vemulawada mandal, Rajanna Siricilla Dist., TS. my was changed to Challuri Swetha w/o Ullendula Ashok (New Name) for all purpose.
NTK-00000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పోలీస్ బ్యాండ్ బృందానికి యూనిఫాం అందజేత

జగిత్యాల కలెక్టరేట్, మార్చి 11: జిల్లా కేంద్రంలోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ బ్యాండ్ బృందం సభ్యులకు మంగళవారం ఎస్పీ అశోక్‌కుమార్ స్పోర్ట్స్ డ్రెస్ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీస్ బ్యాండ్‌తోనే పోలీస్ కవాతు ఉత్సాహంగా సాగుతుందన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలు, ఆవిర్భావ వేడుకలు, పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీసు పరేడ్, గౌరవ వందన సమర్పణ వంటి కార్యక్రమాల్లో పోలీస్ బ్యాండ్ ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ భీంరావు, ఆర్ఐ వేణు, పోలీస్ బ్యాండ్ బృందం సభ్యులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలి

సారంగాపూర్, మార్చి 11: నర్సరీల్లో మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టిసారించాలని ఎంపీడీవో చౌడారపు గంగాధర్ సూచించారు. మండలంలోని లక్ష్మీదేవిపల్లి, రేచపల్లి గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పథకంలో భాగంగా చేపడుతున్న వన నర్సరీలను పరిశీలించి, మొక్కల వివరాలు తెలుసుకున్నారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సర్వశ్రేష్ట, కారోబార్ రంజిత్, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులతో సమీక్షా సమావేశం

సారంగాపూర్, మార్చి 11: మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో మంగళవారం ఇంటి పన్ను వసూళ్లు, ఉపాధిహామీ పనులు, నర్సరీల నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీవో సలీమ్, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పవిత్రోత్సవాలు

మల్యాల(కొడిమ్యాల), మార్చి 11: కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలోని యాగశాలలో మంగళవారం రెండో రోజు పవిత్రోత్సవాలు కొనసాగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీకాంత్‌రావు, స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకులు చిరంజీవి, రాఘు, రామకృష్ణ, సూపరింటెండెంట్లు చంద్రశేఖర్, హరిహరనాథ్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

ధర్మపురి, మార్చి 11: వేసవిలో మండలంలో సాగు, తాగునీటికి ఇబ్బందులు రాకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విప్ లక్ష్మణ్‌కుమార్ అధికారులకు సూచించారు. ధర్మపురి తహసీల్ కార్యాలయంలో మంగళవారం ఆయన కలెక్టర్ సత్యప్రసాద్‌తో కలిసి నీటిపారుదల శాఖ, మిషన్ భగీరథ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపీడీవో రవీందర్, ఈవో శ్రీనివాస్, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

మేడిపల్లి, మార్చి 11: మేడిపల్లి మండల కేంద్రంతో పాటు కట్లకుంట, కొండాపూర్, భీమారం మండల కేంద్రంతోపాటు ఈదులలింగంపేట గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం భీమారంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. మేడిపల్లిలో ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్‌కుమార్, వైస్ చైర్మన్ మిట్టపల్లి రాజరెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ దొంతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

మల్లాపూర్, మార్చి 11: పాతదాంరాజ్‌పల్లిలోని అంబేద్కర్ విగ్రహానికి స్థానిక అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు నూతిపల్లి భీమ్‌రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజం, రాజేందర్, గణేశ్, నారాయణ, హన్మాండ్లు, నవీన్, ప్రవీణ్, గంగారెడ్డి, శంకర్, రాజు, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయంలో చల్మెడ పూజలు

మేడిపల్లి, మార్చి 11: భీమారం మండలం గోవిందారం గ్రామంలో మంగళవారం లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సత్తిరెడ్డి, నాయకులు, తదితరులున్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

కథలాపూర్, మార్చి 11: ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే కాంగ్రెస్ సర్కార్ లక్ష్యమని విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. తాండ్ర్యాలలోని ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గది, పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులకు మంగళవారం ఆయన భూమిపూజ చేశారు. గంభీర్‌పూర్ జడ్పీ హైస్కూల్‌లో కంటి సమస్యతో బాధపడుతున్న విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పూండ్ర నారాయణరెడ్డి, తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, ఎంఈవో శ్రీనివాస్, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

స్వామి వారి కల్యాణోత్సవంలో భాగంగా తాళిబొట్టు చూపుతున్న అర్చకుడు

ధర్మపురి, మార్చి 11: ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. మంగళవారం ఉదయం యజ్ఞాచార్యులు, వేదపండితులు, అర్చకులు మంత్రోచ్చరణల మధ్య హోమం నిర్వహించారు. రాత్రి లక్ష్మీనరసింహస్వామి (యోగ, ఉగ్ర), వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. విప్ లక్ష్మణ్‌కుమార్ స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అంతకు ముందు లక్ష్మీనరసింహస్వామి వారి కల్యాణోత్సవానికి కలెక్టర్ సత్యప్రసాద్ ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేశారు. పట్టువస్త్రాలతో చేరుకున్న కలెక్టర్‌కు దేవస్థానం పక్షాన మేళతాళాల మధ్య ఘన స్వాగతం పలికారు. పట్టువస్త్రాలు సమర్పించిన కలెక్టర్ స్వామి వారిని దర్శించుకున్నారు. దేవస్థానం పక్షాన కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని పాతటీటీడీ కల్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం, రైస్‌మిల్లర్లు, దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలన్ని విప్ లక్ష్మణ్‌కుమార్, కలెక్టర్ సత్యప్రసాద్ ప్రారంభించారు. అనంతరం భక్తులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్రీనివాస్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



స్వామి వారికి పట్టువస్త్రాలు తీసుకువస్తున్న కలెక్టర్ సత్యప్రసాద్

మల్యాలలో చోరీ

మల్యాల(కొడిమ్యాల), మార్చి 11: మల్యాలకు చెందిన అస్మా సుల్తానా ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఐ నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. అస్మా సుల్తానా ఈనెల 6న ఇంటికి తాళం వేసి కొడుకును తీసుకొని జగిత్యాలలోని బంధువుల ఇంటికి వెళ్లింది. మంగళవారం ఉదయం వచ్చి చూసే సరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఉన్నాయి. బీరువాలో భద్రపరిచిన 5 తులాల బంగారు ఆభరణాలు, రూ. 25 వేల నగదు గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లినట్లు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు.

మార్కెట్‌కు హోలీ సెలవులు

మెట్‌పల్లి, మార్చి 11: మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు హోలీ పండుగ సందర్భంగా సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కమిటీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16న ఆదివారం కావడంతో 17న మార్కెట్‌లో క్రయ, విక్రయాలు పునఃప్రారంభమవుతాయని పేర్కొన్నారు.

జగిత్యాల టౌన్, మార్చి 11: జగిత్యాల వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఈ నెల 14, 15, 16న సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 17న క్రయవిక్రయాలు జరుగుతాయని పేర్కొన్నారు. రైతులు సోమవారం నుంచి పంట ఉత్పత్తులను బీటుకు తీసుకురావాలని సూచించారు.

రక్తదానం

మేడిపల్లి, మార్చి 11: భీమారం మండల కేంద్రానికి చెందిన చెందిన పస్తం గంగారాజం గుండె ఆపరేషన్ కోసం కరీంనగర్ జిల్లాలోని చల్మెడ ఆనందరావు దవాఖానలో చేరాడు. రక్తం అవసరం కాగా, పూసర్ల నరేశ్, కొత్తపల్లి రాజేందర్, అడువాల రమేశ్ దవాఖానకు వెళ్లి రక్తదానం చేశారు.

ఇద్దరిపై కత్తితో దాడి

మెట్‌పల్లి రూరల్, మార్చి 11: మెట్‌పల్లి మండలం మారుతీనగర్‌లో ఓ ఇంట్లో జరిగిన దాడి ఘటనపై కోరుట్లకు చెందిన అస్గర్ హుస్సేన్ మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఫిర్యాదు చేశారు. తన అక్క, బావకు గొడవ జరుగుతుందనే సమాచారంతో మారుతీనగర్‌లోని వారి ఇంటికి వెళ్లగా, తనతో పాటు తన తమ్ముడిపై బావ మక్బూద్ అతని అన్న మహమూద్ కత్తితో దాడి చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇద్దరికి తీవ్ర గాయాలైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.